ఆదరణ

బెలగాం భీమేశ్వరరావు

రెండ్రోజుల నుండి ముసురు' నాగావళి రెండు ఒడ్డులకు ఒరిసి ప్రవహిస్తోంది పెంటయ్య బల్లకట్టు వెయ్యడం లేదు ఒడ్డునున్న గుడిసెలో మోకాళ్ళ మధ్య తల దూర్చి ఆలోచిస్తున్నాడు దమ్మిడి చేతిన పడలేదు

సాయంత్రం కాకుండా చీకట్లు కమ్ముకుంటున్నాయి ఈదురుగాలి చలి పెంటయ్య ఆకాశం వంక చూస్తూ కుక్కి మంచంపై కూర్చున్నాడు కడుపు నకనకలాడుతూంది డబ్బాలో వైను వ్యాపారి తెచ్చిన కల్లు రొట్టి తీసేడు

గుమ్మం వద్ద అలికిడి అయింది ఒక చేత్తో మడత గొడుగూ మరో చేత్తో సూట్‌కేసూ పట్టుకొని ఒక మనిషి కనబడ్డాడు పెంటయ్య రయ్యిన గుమ్మం వద్దకు వెళ్ళాడు ఏంది బాబు? ఎక్కడ నుండి వొస్తున్నారు? చేతిలో ఉన్న సూట్‌కేస్ నందుకున్నాడు విశాఖపట్నం నుండి వస్తున్నాను అన్నాడు ఆ కొత్త మనిషి ఇదింత వరకు పోవాలి బాబు? పెంటయ్య అడిగాడు మాదలంగి' సమాధాన మిచ్చాడు కొత్త మనిషి తవరిప్పుడు ఎల్లినట్టే వుంది లోపలి కొచ్చి కూర్చోండి' వాతావరణం ఏం బాగాలే బయట నుంటే ఒళ్ళొంకర్లవ గలదు' హెచ్చరిక చేశాడు మారు మాటాడకుండా కొత్తమనిషి గొడుగు మూసుకొని గుడిసె లోపల కొచ్చేడు నులక మంచంపై కూర్చొని, పది సంవత్సరాల క్రిందట ఈ

ప్రాంతం వచ్చేను అప్పటికి ఇప్పటికి తేడా ఏమీలేదు గట్టు మీద ఈ పాక తప్ప! బస్ స్టాప్ నుండి సరియైన రోడ్డు ఏటి వరకు వెయ్యలేక పోయారు బూటుతో వేసిన అడుగు పడకుండా రెండు దగ్గర్లా జారి పడబోయాను పేంటుకంటుకున్న బురదను చూసుకుంటూ అన్నాడు

బాబూ! పట్నాల మీదున్న శ్రద్ద మా పల్లెల మీద సూపించరు మా వోట్లతో గెలుస్తారు మీ ఊర్లు బాగు చేస్తారు మీ వూళ్ళలాగ మా పల్లెలిలా వుంటాయి బాబూ! అన్నాడు పెంటయ్య పొయ్యి ప్రక్క రాతి మీద కూర్చుంటూ

ఏం చదువు కున్నావ్?

ఇసుకూలు సదువు నేదు ఈ నాగావలే నాకు గురువు ఈ బల్లకట్టు పయానాలే నా పాటాలు

తెలివైన వాడివే బాగా మాట్లాడుతున్నావ్! బల్లకట్టేప్పుడు వెయ్యగలవా? ఇప్పుడా? బల్లకట్టా! అదేటి బాబు! ఏరు సూడండి వడి ఎక్కువుంది రెండ్రోజుల నుండి ఎయ్యడం నేదు.

కొంప ముంచేవ్ పని తొందరగా అయిపోతూందని వాళ్ళు రమ్మంటే హాస్పిటల్ వదిలేసి వచ్చేను

మీరు డాక్టరా బాబూ!

ఔను! డాక్టర్లకి పాఠాలు చెప్పే గురువును! ఆ వుద్యోగం మానేసి ప్రయివేట్‌గా ప్రాక్టీస్ పెట్టుకున్నాను!

అదేటిబాబు! వుజ్యోగం మానీసారా? వుజ్యోగం దొరకడం కట్టమని అందరూ అంటారే మరి

'నీకు తెలియదులే అదంతా ఒక్క క్షణం ఆగి– నీ పేరేమిటో నువ్వు చెప్పలేదు అన్నాడు డాక్టర్

నా పేరు పెంటయ్య!

నా పేరేమిటో అడగడం లేదు

పెద్దోలు పేరడిగితే ఏటనుకుంటారో అని

పల్లె మనుషుల్లో బెరుకుతనం పోవడం లేదు నా పేరు ప్రకాశరావ్!

మంచి పేరే పెకాసం బాబు! గొణిగాడు పెంటయ్య

చీకటి బాగా కమ్మింది గాలితో పాటు వర్షం జల్లు గుడిసెలోకి దురుసుగా వచ్చింది డాక్టర్ ఉక్కిరి బిక్కిరి అయ్యాడు

పెంటయ్య గుమ్మానికి అడ్డంగా తడక కట్టేసి పెద్ద పెద్ద బవంతుల్లో వుండే మనుసులు మీరు గుడిసెలో వుండడం గడ్డుగానే వుంటాది! నిట్టూర్పు విడిచాడు

డాక్టర్ ప్రకాశం ఇబ్బందిని బయటకు కనిపించ నివ్వలేదు

'నేనదృష్టవంతుణ్ణి!' ఈ అద్వాన్నపు అడవిలో తోడైనా దొరికింది' ముఖం పై నవ్వును పులుంకొన్నాడు

పెంటయ్య రొంటి నున్న అగ్గిపెట్టె తీసి బుడ్డీ

ఆదర్శ కుటుంబం



కుటుంబంలో ఉన్న వారందరికీ ఒకే విధమైన అభిప్రాయము ఉండుట చాలా అరుదు. గృహిణికీ, గృహ యజమానికీ ఏ చిన్న విషయంలో కూడా అభిప్రాయ భేదాలు కలుగుతూ, అవి సమసి పోతూ, తిరిగి తల ఊపుతూ ఉండడం సర్వ సాధారణం. ఆ విధంగానే తండ్రీ కొడుకులకూ, అత్తా కోడళ్లకూ చుక్క ఎదురౌతూ వుంటుంది. ఇది దేవతలలో కూడా తప్పలేదు. లక్ష్మీ సరస్వతులకు పరస్పర విరోధం, కద్రువ కొడుకులనూ, గరుడుడు తల్లిని శపించడం అందరికీ తెలుసు. పరస్పరం ఆదరాభిమానాలు గల కుటుంబం చాలా అరుదుగా కానవస్తుంది.

ఒక బీద బ్రాహ్మణ కుటుంబంలో తల్లీ, తండ్రీ, కొడుకూ, కోడలూ– నలుగురు సభ్యు లున్నారు. ఉదార హృదయులు, భగవద్భక్తులూ అయినా తమ లేమికి పూర్వ జన్మ కర్మయే కారణమని వారు ఎలాగో కాలం గడుపు తున్నారు. తండ్రీ కొడుకులు యాయావరం చేసి దినం గడుపుతూ, దొరికిన దానితోనే తృప్తి పడేవారు.

ఒకనాడు వారికి ఎక్కువ బియ్యం లభించ లేదు. గృహిణి వండిన అన్నం ఒక్కరికి మాత్రమే సరిపోతుంది. తిన వలసిన వారు నలుగురు! గృహ యజమాని దానిని నాలుగు భాగాలు చేసి నలుగురూ అలా పంచుకొని తినడం మంచిదని అన్నాడు. గృహిణి ఆ విధంగానే నాలుగు వంతులు చేసింది. ఆ సమయంలో– వీరిని పరీక్షింప దలచి భగవంతుడు ఒక అతిథి రూపంలో వచ్చి యాచింపగా, బ్రాహ్మణుడు తన వంతు ఆహారాన్ని అతనికి సమర్పించాడు. అది చాల లేదని అతిథి చెప్పగా, "తన భర్తయే తన ఆహారాన్ని అతిథికిచ్చినపుడు తను మాత్రం ఎలా తిన గలనని తన వంతు ఆహారం అతిథికి పెట్టింది. అయినా అతిథి ఆకలిని వెల్లడించాడు. తలిదండ్రులు నిరాహారులై ఉన్నప్పుడు తాను భుజించడం భావ్యం కాదని, కుమారుడు తన వంతు అన్నం అతిథికి పెట్టాడు "ఇంకా ఆకలి తీరలే"దని అతిథి సూచించగా, "అత్త మామలు, భర్త తమ ఆహారాన్ని అతిథికి పెట్టినప్పుడు తానూ ఆ పద్ధతినే అనుసరించడం విధి అని హృదయపూర్వకంగా తన భాగాన్ని అతిథి కర్పించి, అతనికి సంతృప్తి కలిగించినది! ఆ ఆదర్శ కుటుంబ త్యాగానికి సంతుష్టుడైన భగవంతుడున్నపాటున అదృశ్యుడై వారందరికీ ఆశ్చర్యం కలిగించాడు తర్వాత ఆ కుటుంబం భగవదనుగ్రహం వలన సిరి సంపదలతో తులతూగుతూ ఇనుమడించిన దైవభక్తితో సుఖంగా కాలం గడిపింది.

– బులుసు వేంకట రమణయ్య

ఆటలు – అద్భుతాలు

బిలియర్డ్స్

బిలియర్డ్స్ బంతుల్ని తోసే కర్రలకి చివరలో తోలు కొన తొడగడాన్ని 1807 లో ఫ్రెంచి వారు ప్రవేశపెట్టారు. పలకలు బిగించిన బల్లలు 1826 నుంచి వాడకంలోకి వచ్చాయి.



140 అంతర్జాతీయ పోటీలు

జాతీయ ఫుట్‌బాల్ బృందంతో అతి ఎక్కువ సార్లు పోటీలో పాల్గొన్న వ్యక్తి పెరూకు చెందిన హెక్టర్ చుంపిటాజ్. 1963 నుంచి 1980 వరకు ఆయన 140 పోటీల్లో పాల్గొన్నారు.

ఆదరణ

వెలిగించాడు. ఆ వెలుతురులో చుట్టూ చూశాడు డాక్టర్ ప్రకాశం.

నీటికడవ. దాని కప్పు మీద గాజు గ్లాసు. ఒక మూల పొయ్యి. పైన కర్ర మీద అడ్డాకుల గిదుగు. చూరున పొగాకు కట్టలు రెండు. ఆ ప్రక్కనే నాగస్వరం సొరకాయ డొక్కు వ్రేలాడుతూ.

"నువ్వేంటి గాడివా?" డాక్టర్ ప్రకాశం పెంటయ్యను ప్రశ్నించాడు.

"వొంటగాడినే. గుమడలో ఇల్లుంది. సమ్మత్సరం కిందట నా పెల్లాం పిల్లలిద్దరు నాగావలి వరదల్లో కొట్టుకు పోయారు. నా ఇల్లూ ఈ గుడిసె ఒక్కలాగే వున్నాయి. మరెందుకని ఇంటి కెల్లక ఈడే వుండి పోనాను".

"రక్షించావు. తోడైనా వున్నావు. ఈ చీకటిలో గుమడ వెళ్ళలేక మాదలంగి వెళ్ళలేక ఏటొడ్డున పడి చచ్చి వుండే వాణ్ని!"

"శివ! శివ!! పాడు మాటలాడకండి బాబూ మీ పేనానికి నా పేనమడ్డు!"

గాలి పెద్దది అయింది. గుడిసెకు వ్రేలాడకట్టిన రాళ్ళు కూడా కదులు తున్నాయి క్షణాలలో. ఎక్కడో మెరుపు మెరిసింది. పెద్ద ప్రేలుడు. దగ్గర్లో పిడుగు పడింది. భూమి ఒక్క క్షణం కంపించినట్టయింది. డాక్టర్ ప్రకాశం ఆందోళనతో చటుక్కున మంచం నుంచి లేచాడు. పెంటయ్య 'అర్జున! ఫల్గున! పార్థివ! కిరీటి! సాతవాహన!" అలవాటుగ అర్జునుని దశనామాలు చదువుతూ డాక్టర్‌కి ధైర్యం చెప్పేడు.

డాక్టర్ ప్రకాశం సర్దుకున్నాడు. "పెంటయ్యా దగ్గర్లో పిడుగు పడిందా?" ఆర్చుకు పోతున్న నోరు చప్పరిస్తూ అడిగాడు.

"అగ్గి పిడుగు బాబూ! అందుకే అంత లాగ శబ్దం యినిపించింది. గొంతు తడిసేసుకోండి!" కడవలో నీరు గ్లాసులో పోసి అందించాడు.

మారు పలకకుండా గ్లాసందుకొని డాక్టర్ గట గట చల్లని నీరు త్రాగేశాడు.

అరగంట గడిచింది. వర్షం తగ్గలేదు. దీపం గుడ్డి వెలుతురులో సూట్‌కేస్ తెరిచాడు. ఫేంటూ షర్టూ అక్కడున్న కొయ్యకు వ్రేలాడ దీసి లుంగీకట్టుకున్నాడు. పొడిగా వున్న పాలిష్టర్ షర్ట్ వేసుకున్నాడు. సూట్‌కేస్ నుండి పెన్ టార్చి సిగరెట్ టిన్ లైటర్ బయటకు తీసి పెట్టుకున్నాడు. ఆకలి వేస్తోంది.

"పెంటయ్యా! తినడానికి దగ్గర్లో ఏమైనా దొరుకుతాయా? బిస్కట్ పేకట్ మరచి పోయాను!" అన్నాడు.

"బస్సు రోడ్డు కాడ టీ కొట్టుంది. దూరం. గట్టంతా బురద. వర్షం కసింత తగ్గనివ్వండి!"

"అలాగే! వర్షం తగ్గేక వెళ్ళు!"

డాక్టర్ ప్రకాశం మరి మాటలు పెంచలేదు. కాలం గడుస్తున్న కొలది అతనిలో భయం ఎక్కువవుతూంది. ఎందుకు ప్రయాణం పెట్టుకున్నానా అని మధన పడ్డాడు. ఇబ్బందిగా మంచం పై కదులుతున్నాడు. భార్యా పిల్లలు గుర్తు కొచ్చేరు. పది లక్షలతో కట్టిన హాస్పిటల్ గుర్తు కొచ్చింది.

"డాక్టరు బాబూ! మావలంగిలో మీకు పనేటి?" పెంటయ్య ప్రశ్నతో ఈ లోకంలో పడ్డాడు డాక్టర్ ప్రకాశం.

"మాదలంగి ముందు పెద్ద తోటుంది చూడూ! అది మాదే! దాని అమ్మకానికి వచ్చేను. లక్షకు బేరం సెటిలయింది! అందుకనీ....."

"ఆఁ .... ఆ తోట మీదా? గొప్ప తోట బాబూ! రాతికట్టు పెద్ద నుయ్యి. ఎందుకమ్మేస్తున్నారు బాబు?" "నేనక్కడ! తోటిక్కడ!! పంట ఫలితం నా వరకూ రాకుండా ఉంది. మరెందుకని అమ్మేస్తున్నాను".

"నిజమే. మంచి పనే చేస్తున్నారు నిజాయితీ మనుషుల్లో తగ్గిపోనాది బాబూ!" పెంటయ్య వ్యాఖ్యానించాడు. చూరున ఉన్న పొగాకు తీసి చుట్ట తయారు చేశాడు.

వాన తగ్గిన సూచన కనిపించింది. చుట్ట ముట్టించి అడ్డ పొగాకు వేసుకున్నాడు పెంటయ్య. డాక్టరిచ్చిన ఐదు నోటు పట్టుకొని తినడానికి ఏమైనా తీసుకు రాడానికి బయలు దేరేడు.

డాక్టర్‌కేమీ తోచలేదు. బయట కొచ్చేడు. గాఢాంధకారం. కీచురాళ్ళ అరుపులు! ఎక్కడో గుడ్లగూబ అరచింది. త్రుళ్ళిపడ్డాడు. ధైర్యం మెరుపులా మాయమయింది. గుడిసెలోకి వెంటనే దూరి పోయాడు.

అరగంట గడిచింది. పెంటయ్య రాలేదు. మేఘాలు విజృంభించాయి. డాక్టర్ గుండె దడదడలాడింది. గాలి ఎక్కువయింది. సూట్‌కేస్ లోని టర్కీ టవల్ తీసి కప్పుకున్నాడు. గుడిసె కప్పు వూగింది. డాక్టర్‌కి భయం వేసింది. మంచానికి బల్లిలా కరుచుకు పోయాడు.

★ ★ ★ ★ ★

"యెదవ వాన! సంపి తినేసింది. టీ పాకే ఎగిరి

89 గంటల ఈత

1940 జులైలో జాన్ సిగ్మండ్ 89 గంటల 48 నిమిషాల పాటు ఆపకుండా ఈదారు. ఆ సమయంలో ఆయన మిసిసిపీ నదిలో 292 మైళ్ళ దూరం ఈదారు.



పోయింది. ఇంతా వర్షంలో ఎల్లానా ఏటీ దొరకనేదు!"

పెంటయ్య విసుక్కుంటూ గుడిసెలోకి ప్రవేశించాడు. డాక్టర్ నుంచి ఏ స్పందనా రాలేదు. గుడిసె మీదున్న గడ్డి కొంత ఎగిరి ఉంది. పెంటయ్య గాబరా పడ్డాడు. అగ్గిపెట్టె తీసి దీపం వెలిగించాడు. వానలో తడిసి డాక్టర్ ముద్దయ్యాడు. పెంటయ్య పిలిచినా పలుకలేదు. ఒళ్ళు తట్టి చూశాడు. చలువ కాడ లాగా చల్లగా ఉంది. ముక్కు పట్టుకు చూశాడు. కొంచెం వేడిగా ఉంది.

పెంటయ్య గుండెలో రాయి పడింది. అరిచేతులూ అరికాళ్ళూ పట్టి రుద్దేడు. ఐదు నిమిషాలు గడిచేక శరీరంలో కదలిక కనిపించింది. రెప్పలు బరువుగా కదిలాయి. "డాక్టరు బాబూ! లెగండి!" పెంటయ్య తట్టి చూశాడు.

డాక్టర్ లేచే స్థితిలో లేడు. తెరచి మూసుకున్నాయి కళ్ళు!

పెంటయ్య ఆలోచనలో పడ్డాడు. గుమడలో వైద్యం చేసే వాళ్ళెవరూ లేరు. పెంటయ్య భయంతో వణికి పోయాడు. డాక్టర్ ప్రాణం ఎలాగైనా కాపాడాలనుకున్నాడు. మంచాన్ని తన శక్తి కొలది పొడిగా వున్న వయిపు తిప్పాడు. గుడిసె మూలగా ఉన్న చితుకులు తీసి మంట రాజేసి డాక్టర్ శరీరాన్ని వెచ్చ చేశాడు. తరువాత గబగబ సొరకాయ తీసి గ్లాసులో సారా కొంత పోసి డాక్టర్ నోట్లో బలవంతంగా పోశాడు.

పది నిముషాలలో డాక్టర్‌కి తెలివి వచ్చింది. పరిస్థితిని అర్థం చేసుకొని పెంటయ్య సమయస్ఫూర్తికి మెచ్చుకున్నాడు. "ఈ అడవిలో నువ్వాదుకో పోతే నేనేమై పోయే వాణ్ని!" కళ్ళలో కృతజ్ఞత మెరిసింది.

పెంటయ్య ఆనందంతో పులకించి పోయాడు. డబ్బాలో రొట్టె తీసి తినిపించి ఆ రాత్రంతా డాక్టర్ ప్రక్కనే కూర్చుండి పోయాడు.

తెల్లవారింది. వర్షం తగ్గింది. సూర్యుడు ఆకాశంలో కనిపించాడు. ఏటి వేగం తగ్గింది. డాక్టర్ కోలుకొని లేచాడు. పెంటయ్య ఆలస్యం చేయలేదు. బల్లకట్టు ఏటిలో వేసి డాక్టర్‌ని క్షేమంగా అవతల ఒడ్డుకు తీసుకు వెళ్ళాడు. డాక్టర్ జేబు నుంచి ఇరవై రూపాయల నోటు తీసి పెంటయ్య కందించాడు. పెంటయ్య తీసుకోలేదు. "రాత్రి ఇచ్చిన ఐదు రూపాయలుంది. బాబూ! అది చాలు!" అని చేతులు కట్టుకున్నాడు.

డాక్టర్ సూట్‌కేస్ తెరచి ఒక చిన్న కార్డ్ బయటకు తీశాడు. దానిని పెంటయ్య చేతిలో పెట్టి "ఇది నా అడ్రస్ వుండే కార్డు. ఎప్పుడయినా విశాఖపట్నం వస్తే నా వద్దకు రా. నేను మళ్ళీ ఇటు రాను. కురుపాం నుంచి అలాగ విశాఖ పోతాను" అన్నాడు.

పెంటయ్య దానిని భద్రంగా పట్టుకొని డాక్టర్‌కి వీడ్కోలు చెప్పాడు.

★ ★ ★ ★ ★

కాలచక్రంలో ఆరు నెలలు గడిచాయి. పెంటయ్య ఆరోగ్యం దెబ్బతింది. వారం వారం వచ్చే డాక్టర్ చేత పరీక్ష చేయించుకున్నాడు. డాక్టర్ 'హెర్నియా' అన్నాడు. "ఇరవై నాలుగు గంటల్లోగా ఆపరేషన్ తప్పని సరి!" అన్నాడు.

తోడు మనిషిని తీసుకొని పెంటయ్య విశాఖపట్నం బయలుదేరాడు. సాయంత్రానికి విశాఖపట్నం చేరుకున్నారు. ఆటో ఎక్కి అడ్రసు ప్రకారం డాక్టర్ ప్రకాశం క్లినిక్‌కి చేరుకున్నారు.

లోపల నుండి కాంపౌండర్ బయటకు వచ్చాడు. పెంటయ్య వద్దకు వచ్చి ఎందుకొచ్చేవు అని అడిగాడు. పెంటయ్య విజిటింగ్ కార్డు ఇచ్చి తన విషయం చెప్పి డాక్టర్ గార్ని కలుసుకోవాలన్నాడు. "డాక్టర్ గారు హెర్నియా ఆపరేషన్ చేస్తున్నారు. ఇంక వచ్చేస్తారు. బెంచీ మీద పడుకో!" అన్నాడు కాంపౌండర్.

పెద్దహాలు. మధ్యలో నైలాన్ తెర. తెర వెనుక పెద్ద టేబిల్. నాలుగు కుర్చీలు. డాక్టర్ గారి తిరుగుడు కుర్చీ. తీలిగా కనిపిస్తున్నాయి. ఎదురుగా గోడపై కాలగమనం తెలియ జేస్తూ పెద్ద గడియారం. బెంచీల మీద జనం వరుసగా కూర్చున్నారు. హాలంతా ఫినాయిలు వాసన.

అంతలో డాక్టర్‌గారు హుందాగా వచ్చి గబగబ తెర వెనక్కి పోయారు. పెంటయ్య కాంపౌండర్‌ని తొందర పెట్టేడు. కాంపౌండర్ లోపలకు వెళ్ళాడు. కొద్ది నిముషాలలో తిరిగి వస్తూ జవాబుగా, "పద! జనరల్ ఆసుపత్రిలో అడ్మిట్ చేయిస్తాను". అన్నాడు.

పెంటయ్య మనస్సు చివుక్కుమంది.